

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 12 నవంబర్ 2025

పేజీలు 8




# నో..కరప్షన్..

## సత్యవేడులో శంకర్‌రెడ్డి మార్క్

# ఓన్లీ..డెవలప్‌మెంట్





## సత్యవేడు నియోజకవర్గంలో పెను మార్పులకు శ్రీకారం

8లో..

**నో కరప్షన్.. ఓన్లీ డెవలప్మెంట్.. అంటూ దూసుకుపోతున్న శంకర్ రెడ్డి**

నియోజకవర్గాన్ని ఆదాయపు వనరుగా చూస్తున్న కొంతమంది నాయకులకు శంకర్ రెడ్డి రాకతో గ్రూపులుగా విడిపోయి శంకర్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

కూరపాటి శంకర్‌రెడ్డి మార్కు రాజకీయంతో గ్రూపులన్నింటినీ ఒకే తాటిపైకి...

కొంతమంది నాయకుల ద్వంద వైఖరికి చెక్ పెడుతూ తనదైన శైలిలో వ్యవహరిస్తూ సత్యవేడు టిడిపిని బలోపేతం చేస్తున్న పోగ్రామ్ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి...

**సత్యవేడు,మేజర్‌న్యూస్:** సంక్షోభాల సత్యవేడు టీడీపీ ని గాడిలో పెట్టడానికి అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు స్థానికుడు మరియు వ్యాపారవేత్త అయిన కూరపాటి శంకర్ రెడ్డిని టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డి నేటర్‌గా నియమించిన తర్వాత కూడా కొంతమంది నాయకులు నియోజక వర్గంలో గందరగోళ పరిస్థితు లను సృష్టించారు.. అయితే కూరపాటి శంకర్ రెడ్డి తన మార్కు రాజకీయంతో గ్రూపులన్నిటిని ఏకతాటిపై తీసుకువచ్చే ప్రయత్నంలో ఒకపక్క నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తూ టిడిపి నాయకులకు క్యాడర్ కి భరోసా కల్పిస్తూ... మరోపక్క నియోజక వర్గంలో ప్రజలకు మరియు పార్టీలో ఎవరికి సమస్య వచ్చిన సమాచారం అందిన వెంటనే రెక్కలు కట్టుకొని మరి వాలిపోతున్నారు.

## బడికెళ్లాలంటే.. బస్సు నెట్టాల్సిందే..!



**చిట్టమూరు మేజర్ న్యూస్** ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని, సామర్థ్యం బాగుంటేనే బస్సును బయటకు పంపుతామని అధికారులు పదేపదే చెప్పుకుంటారు. అయినా ఎక్కడో ఒక చోట జగమొండి బండ్లు పలుమార్లు మొరాయిస్తూ కదలలేమని ఆగిపోతూనే ఉన్నాయి. దీంతో ప్రయాణికులు, విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. మంగళ వారం కుమ్మరిపాలెం బస్సు కొత్తగుంటకు రాగానే ఆగిపోయింది. ఎంతసేపటికి కదలక పోవడంతో చేసేది లేక బడి పిల్లలు సాయంతో బస్సును స్టాట్ చేశారు. మిగతా 2లో..



2 లో

## వర్చువల్‌గా పలు స్టార్ హోటళ్లను ప్రారంభించిన సీఎం

- కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య





## చిత్తూరు జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతాం

- ఇండోర్ స్టేడియాలను అభివృద్ధి చేస్తాం
- కోచ్‌ల నియామకానికి ప్రతిపాదనలు అందించాం
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, శాప్ చైర్మన్ రవి నాయుడు
- మెసానిక్ మైదానం, ఇండోర్ స్టేడియంను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల కు అనుగుణంగా దేశం లోనే ఎక్కడా లేని విధంగా ది బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని ప్రకటించడం జరిగిందని శాప్ చైర్మన్ రవి నాయుడు చెప్పారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి మంగళవారం నగరం లోని మెసానిక్ మైదానం, ఇండోర్ స్టేడియం, లక్ష్మీ నగర్ కాలనీలోని శిథిలమైన ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు మెరుగైన వసతుల కల్పన, మెసానిక్ మైదానానికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టడంపై అధికారులతో చర్చించారు. పూర్తి స్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిగతా 2లో..

## సంజీవని ప్రాజెక్ట్‌తో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

8లో

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





## విద్యానగర్ రోడ్లు సొగసు చూడతరమా

8 లో

**నిర్లక్ష్యంగా ఆర్ అండ్ బి అధికారులు**

**అవస్థల్లో వాహనదారులు, పాదచారులు**

కోట మండల పరిధిలో ఆర్ అండ్ బి రహదారులు పరిస్థితి అధ్వానంగా తయారైంది. గతంలో రోడ్డుకు ఎక్కడైనా చిన్న మరమత్తు జరిగిన అధికారులు స్పందించి స్పెషల్ రిపైర్స్ కింద మరమ్మత్తులు చేపట్టేవారు.

# వర్చువల్‌గా పలు స్టార్ హోటళ్లను ప్రారంభించిన సీఎం



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు వేస్తూ తిరుపతిలో కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్ పద్ధతిలో ప్రారంభించగా.. తిరుపతి జిల్లా నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్ మౌర్య, విచ్చేసారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా కనిగిరిలోనే పెద ఈర్లపాడులో కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ వర్చువల్ ప్రారంభించి అనంతరం రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ హోటల్‌ను 220 కోట్ల పెట్టుబడితో, 130 గదులతో, ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. తిరుపతికి వచ్చే యాత్రికులు, పర్యాటకులకు ప్రపంచ స్థాయి ఆతిథ్య సేవలు అందించనున్న ఈ ప్రాజెక్టు పర్యాటక రంగంలో కొత్త ఊపిరి నింపనుంది. ఈ కార్యక్రమానికి ఏపీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ యం. సుగుణమ్మ , ఏపీ హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరి ప్రసాద్ , తుడా చైర్మన్ సి. దివాకర్ రెడ్డి, డా. రమణ ప్రసాద్ ఆర్ (ప్రాంతీయ సంచాలకులు ఏపీటీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏపీటీడీసీ), యం. జనార్ధన రెడ్డి జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారులు తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, టిడిపి నాయుకులు ఈశ్వర్ రెడ్డి, అమ్మిలినేని మధుసూదన్ నాయుడు , దొండపాటి మునిశంకర్ నాయుడు, ఆర్ సి మునికృష్ణ, చెరుకూరి మధు శేఖర్ ,సింగల్ విండో అధ్యక్షుడు కత్తి సుధా ,జిల్లా యువత అధ్యక్షులు సాయి రాయల్ కాపు సంఘం నాయకులు, హరి రామ రెడ్డి చిత్తూర్ పార్లమెంటు కమిటీ మెంబర్ ,ఖలీమ్ (మైనారిటీ నాయకులు) పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎమ్మెల్యే, శాప్ చైర్మన్ మాట్లాడుతూ.. మైదానం, ఇండోర్ స్టేడియంలో పూర్తిస్థాయి మరమ్మతులు, వసతుల కల్పనకు ఇప్పటికే రూ.3కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసినట్లు వివరించారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ కోటా కింద డైరెక్ట్ రిక్రూట్మెంట్ చేస్తున్నట్లు వివరించారు. మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లోనూ క్రీడాకారులకు పోస్టింగ్స్ చేపట్టినట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో 18 రకాల క్రీడల్లో విద్యార్థులు రాణిస్తున్నారని వీరికి మరింత శిక్షణ ఇచ్చి, మెరుగైన ప్రతిభ కనబరిచేలా కృషి చేస్తామన్నారు. కోచ్‌లు కొరత అధికమించేందుకు ఇప్పటికే జిల్లాకు ఒక కోచ్ ను నియమించామని, త్వరలో మరో 108 మంది కోచ్ ల నియామకానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఆడుదాం ఆంధ్ర పేరుతో కోట్ల నిధులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అనంతరం లక్ష్మీ నగర్ కాలనీలోని శిథిలావస్థలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. కూలిపోయే స్థితిలో ఉన్న స్టేడియాన్ని తొలగించి, కొత్త ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, శాప్ చైర్మన్ రవి నాయుడును కోరారు. అనంతరం మెసానిక్ మైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అండర్-19 ఖో-ఖో టీం ను అభినందించారు. క్రీడాకారులకు ఎమ్మెల్యే క్రీడా పరికరాలతో కూడిన కిట్లను బహుకరించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, చిత్తూరు పార్లమెంటు తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డీఎస్డీవో బాలాజీ, నాయకులు చంద్రప్రకాష్, వెంకటేష్ యాదవ్, తెదేపా నగర, మహిళా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## బడికెళ్లాలంటే.. బస్సు నెట్టాల్సిందే..!

మొదటిపేజీ తరువాయి

ఈ రోడ్డు మార్గంలో పదుల సంఖ్యలో విద్యార్థులు చదువుకునేందుకు చిట్టమూరు, అరవపాలెంకు రావాల్సి ఉంది. ఉన్న ఒక్క బస్సు గుంతలమయిమైన రోడ్లో సౌకర్యాలు లేక పిల్లలు ప్రయాణించాల్సి వస్తోంది. రోడ్లపై కుదుపులకు అటూ ఇటూ పడిపోతూ ప్రయాణం సాగించే విద్యార్థులకు నిత్యం బస్సు ఎక్కడ ఆగిపోతుందో బస్సు స్థితిని బట్టి పరిస్థితి మనం ఊహించుకోవచ్చున్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఉచిత విద్య సహా విద్యార్థులకు మేలైన నిర్ణయాలు తీసుకుంది. కానీ అమల్లోకి వచ్చేసరికి ఏ ప్రభుత్వమైనా పూర్తి స్థాయిలో అమలు చెయ్యలేకపోతోంది. టెక్నాలజీతో దూసుకుపోతున్న ఈ రోజుల్లో చదువుకోవడానికి ఇంత కష్టపడాల్సిన దుస్థితి నెలకొందని,కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## వాకాడు వద్ద ఆటో బోల్తా, ఒకరికి తీవ్ర గాయాలు

**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం పంబలి గ్రామానికి చెందిన వీర రాఘవరెడ్డి మంగళవారం పంబలి గ్రామము నుంచి కోటకి వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యంలో వాకాడు స్వర్ణముఖి బ్యారేజీ సమీపం వద్ద ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గాయాలు కాగా, వీరరాఘవ రెడ్డి అనే వ్యక్తికి ఎడమ కాలు మీద ఆటో బోల్తా పడడంతో పూర్తిగా కాలు పోయింది. 108 వాహనం ద్వారా వాకాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు, మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని బర్డ్స్ హాస్పిటల్ కి తరలించారు.

## తప్పు చేసిన టీచర్‌పై పోక్సో కేసు..

### టీచర్‌ను నడిరోడ్డుపై నడిపించిన తిరుపతి పోలీసులు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తప్పు చేసిన టీచర్‌ను నడిరోడ్డుపై నడిపించారు తిరుపతి ఈస్ట్ పోలీసులు. అతనిపై పోక్సో కేసు పెట్టడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి తిరుపతి ఈస్ట్ పోలీసు పరిధిలోని ఓ ప్రైవేట్ స్కూల్ నందు టీచర్‌గా జలపతి రెడ్డి మూడేళ్ల కిందట టీచర్‌గా పని చేస్తుండేవాడు ఆ సమయంలో ఓ విద్యార్థినితో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ప్రస్తుతం ఆ అమ్మాయిలో శారీరకంగా మార్పులు రావడంతో తల్లిదండ్రులు ఆ విద్యార్థిని ప్రశ్నించారు. దీంతో ఆమె అసలు నిజం చెప్పింది. విద్యార్థిని మైనర్ బాలిక కావడంతో టీచర్ పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు తిరుపతి ఈస్ట్ పోలీసులు నిందితుడిని మంగళవారం రాత్రి పోలీసు స్టేషన్ నుంచి కోర్టు దాకా నడిపించు కొంటూ తీసుకెళ్లారు.



# నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకే ఎంఎస్‌ఎంఈ పార్కులు





**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు చేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరు రూరల్ మండలం, వెంకటాపురం వద్ద పరిశ్రమలు- ఉపాధి కల్పన పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఎస్ ఈ సి డి పిలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో విశాఖపట్నం నుంచి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా 5-వెంకటాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు శ్ సి.ఆర్.రాజన్ నగర మేయర్ కుమారి అముద , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత , శాప్ చైర్మన్ రవి నాయుడు , టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ,టిడిపి సీనియర్ నేత చంద్ర ప్రకాష్ , ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నాను. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని చిత్తూరు రూరల్ మండలం,5-వెంకటాపురంలో పరిశ్రమలు -ఉపాధి కల్పన పేరుతో ఎం ఎస్ ఈ- సి డి పి ప్రారంభించడం అభినందనీయ మని ఎంపీ తెలిపారు. దీని వల్ల చిత్తూరు పార్లమెంటు పరిధిలోని చిత్తూరు రూరల్ మండలంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే చొరవతో 50 ఏళ్ల స్మశాన ఏర్పాటుకు మోక్షం

**– ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్‌కు రుణపడి ఉంటామని గ్రామస్తులు**



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చొరవతో 50 ఏళ్లుగా పరిష్కారం కానీ స్మశానానికి తాసిల్దార్ ఆధ్వర్యంలో స్మశానాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి దారి సౌకర్యం కూడా కల్పించడం జరిగింది. ఈ మేరకు మండలంలోని అన్నూరు పంచాయతీ చౌటూరు గ్రామంలో విశాలమైన స్మశాన స్థలం మరియు వెడల్పైనా దారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు 50 ఏళ్లుగా దహన సంస్కారాలు చేయడానికి అష్ట కష్టాలు పడేవారు స్థానిక ఎమ్మెల్యే ఆదివారం చౌటూరు గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు స్మశాన సమస్యకు వచ్చి ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే తాసిల్దార్ నాగరాజు కు గ్రామస్తుల కోరిక మేరకు స్మశానం ఎంత స్థలంలో ఉందో గుర్తించి దారి సౌకర్యం కూడా కల్పించాలని ఎమ్మెల్యే తాసిల్దార్ని ఆదేశించారు దీంతో తాసిల్దార్ నాగరాజు సిబ్బందితో కలిసి మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి గ్రామస్తుల సమక్షంలో చౌటూరు గ్రామం వెలుపల సర్వే నెంబర్ 182 /15 332 లో ఉన్న12భ్ధి50 సెంట్ల పూర్తి స్థలాన్ని స్మశానం రికార్డుల మేరకు పరిశీలించి చుట్టూ హద్దులను కూడా ఏర్పాటు చేయించారు. స్మశానానికి హద్దులు ఏర్పాటు చేయడంతో పాటు దారు సౌకర్యం కూడా పట్టాదారులను ఒప్పించి దారి సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగింది దీంతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ని మరియు తాసిల్దార్ నాగరాజు తక్షణమే ఎమ్మెల్యే ఉత్తర్వులను పాటించి తమ 50 ఏళ్ల సమస్యను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించినందుకు గ్రామస్తులు అభినందించారు ఎమ్మెల్యే స్మశానానికి దారి ప్రహరీ గోడ నిర్మించేందుకు కూడా తమకు సహకరించాలని గ్రామస్తులు తెలియజేశారు కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహులు వీఆర్వో మోహన సర్వేయర్ మార్కొండయ్య విలేజ్ సర్వేయర్ నేతాజీ గ్రామ పెద్దలు బాబు రోశయ్య మురళి సుబ్రహ్మణ్యం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## భూ వివాదంలో కేసు నమోదు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఆపాచారి వీధికి చెందిన పుష్ప తన భూమి కావాలని ప్రమీల అని అడగ్గా వాళ్ళిద్దరి మధ్య ఘర్షణ జరగడంతో ప్రమీల భర్త గుర్రప్ప పుష్ప కుమార్తెను మమత ను కట్టితో కొట్టి గాయపరిచారని స్థానిక పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ ఏఎస్ఐ గోవింద స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు వారు తెలిపారు.

## వృద్ధురాలికి గాయాలు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ అప్పాచారి వీధిలో కాపురం ఉన్న ప్రమీల 60 ఆమె 9వ తేదీ రాత్రి గుడి వద్ద ఉండగా ఆ వీధికి చెందిన వెంకటేష్ దీపిక మమత పుష్ప కలిసి గాయపరిచి అసభ్యకరంగా దూషించడంతో గాయపడిన ప్రమీల స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది ఫిర్యాదు మేరకు ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ ఏఎస్ఐ గోవింద స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# యువతకు ఉపాధి కోసం ఎంఎస్ఎంఇ పార్క్..ఎంఎల్ఏ పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్** యువతకు ఉపాధి లక్ష్యంగా ప్రతి నియోజక వర్గంలో ఎంఎస్ఎంఇ ( మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని కొమ్మనేటూరు గ్రామం వద్ద 43.10 ఎకరాలలోఎంఎస్ఎంఇ పార్క్ శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాటాడుతూ ప్రభుత్వం ఎంఎస్ఎం ఇలపై ప్రధాన భూమిక పోషించే విదంగా చర్యలు తీసుకోవడంతోపాటు యువతకు తక్కువ పెట్టుబడితో పులువురికి ఉపాధి కల్పించే యూనిట్లుగా సహాయ సహకారాలు అందిస్తుందు న్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక పార్క్ ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి పార్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎపిఐఐసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పార్క్‌లో మొదటి దశలో 20 ఎకరాలలో 9 కోట్ల 65 లక్షల రూపాయలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు.




రెండో దశలో 23.10 ఎకరాలలో పనులు మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఇందులో మొత్తం 129 బ్లాక్ లను ఏర్పాటు చేస్తున్నారని దీని వలన చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు ఉపాధి అవకాశం కలుగుతుందని అన్నారు. పారిశ్రామికంగా దూసేకు పోతున్న గూడూరు డివిజన్‌లో కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులు, త్వరలో ఏర్పాటు కాబోతున్న దగదర్తి ఎయిర్ పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలు, థర్మల్ పవర్ ప్రాజెక్టులు, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లతో పారిశ్రామికంగా దూసుకుపోతోందన్నారు. కృష్ణపట్నం పోర్టు పక్కనే రిలయన్స్ సంస్థ తీసుకున్న 2600 ఎకరాల భూమి ఖాళీగా ఉందని అక్కడా పరిశ్రమలు వస్తాయని తెలిపారు. 2009లో అనిల్ అంబానీ తీసుకున్న భూములు అప్పటి నుంచి నిరుపయోగంగా మారాయని అక్కడా పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని తమ ప్రభుత్వంలో ఆ పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు ఉండవని పారిశ్రామిక వేత్తలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే ఇండస్ట్రీయల్ సమ్మిట్ ద్వారా ఏపీకి లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి అధికారులు, ఎంఎఆర్ఓ ప్రసాద్, తెలుగుదేశం నాయకులు బిల్లు చెంచురామయ్య, మస్తాన్‌నాయుడు, అబ్దుల్‌రహీమ్, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, కరుణాకర్‌రెడ్డి, మట్టం శ్రావణి, ప్రణ్మత్‌యాదవ్, సురేంద్ర, సతీష్‌యాదవ్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాడ్ గ్రేస్ అనాద శరణాలయంలో అన్నదానం



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు రెండవ పట్టణ పరిధిలో ఉన్న అడవయ్య కాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ అనాధ శరణాలయంలోని అన్నదానం నిర్వహించారు. దివంగత డాక్టర్ వై యస్ రాజశేఖరరెడ్డి డెబ్బైఆరవ జయంతి సందర్భంగా వై యస్ ఆర్ సిపి మైనారిటీ నాయకులు సయ్యద్ అబ్దుల్ గఫూర్ దాతృత్వంతో సేవా కార్యక్రమాలలో భాగంగా బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ సందర్భంగా సయ్యద్ అబ్దుల్ గఫూర్ బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అద్యక్షులు మాజీ యస్సీ,యస్టి అట్రాసిటి కమిటి సభ్యులు కూరపాటి రవీంద్రబాబు ఆశ్రమ నిర్వాహకులు భాషా జాన్‌పాల్ బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మనిర్బర భారత్ దిశగా అడుగులేద్దాం:అంజూరు అంకయ్య



**చిట్టమూరు మేజర్ న్యూస్** దేశ ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులనే వినియోగించి ఆత్మనిర్బర భారత దిశగా అడుగులేద్దామని భాజపా తిరుపతి జిల్లా యువ మోర్చా జిల్లా కార్యదర్శి,ఆత్మ నిర్భర్ భారత్ చిట్టమూరు మండల సహ కన్వీనర్ అంజూరు అంకయ్య ఆచారి కోరారు. మంగళవారం మండలంలోని తాడిమడు పంచాయతీ పరిధిలో భాజపా సీనియర్ నాయకులు మేనకూరు రామయ్యతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆత్మనిర్బర భారత్ కరపత్రాలను పంపిణీ చేసి, గోడపత్రికలను అంటించామని ఓ ప్రకటనలో తెలిపారు. వారితో పాటు స్థానిక భాజపా నాయకులు మొగులూరు జగదీష్ పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇల శంఖుస్థాపనలో బల్లి



**గూడూరు, మేజర్‌న్యూస్** అమరావతి నుంచి వర్చువల్ (దృశ్య శ్రవణ) విధానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంఎస్ఎంఇ ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌వోలతో తహసిల్దార్ సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు తహసిల్దార్ కార్యాలయం ఆవరణం లోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యం లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ మ్యాపింగ్ మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశాలపై సూచనలు, సలహాలు అందజేశారు, మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు, ప్రభుత్వం ఆదేశాల మేరకు నిబంధన ప్రకారం పని చేయాలని బూత్ లెవెల్ ఆఫీసర్లకు తహసిల్దార్ సూచించారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## 50 లక్షలతో సీసీ రోడ్డులు ప్రారంభం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం మటార్లపల్లి గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్డుల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం ప్రారంభించారు.గత ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేసిందని ఆ పల్లెలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు కంచర్ల శ్రీకాంత్ చెప్పారు. ఇందులో భాగంగానే మటర్లపల్లి గ్రామంలో 50 లక్షల నిధులు వెక్షించి నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, నాయకులు మహేంద్ర, సుబ్బు, జెకె సంతోష్ , నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు ఈ ఆర్ బి బాలాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు ఆధార్‌పై అవగాహన

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఆధార్ పై మంగళవారం వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ లు అవగాహన కల్పించారు. తుపిలి పాలెం గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలపై సమగ్ర సర్వే విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ నివాస స్థలములో శాశ్వతంగా గృహాలు నిర్మించుకొని ఉండాలని, అధికారులు పరిశీలించి ఆధార్ ఇస్తారన్నారు. ఆధార్ తోనే కుటుంబ రేషన్ కార్డు వస్తుందని, నిత్యవసర సరుకులు, రేషన్, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో శ్రీనివాసులు, స్థానిక నేతలు ఉన్నారు.



## ఆర్టీసీ ఆర్.ఎంని కలిసిన నూతన కార్యవర్గం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఏపీఎస్‌ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన తిరుపతి రీజినల్ కమిటీ మంగళవారం తిరుపతి, ఏపీఎస్‌ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జగదీష్ ని ఆ సంఘం యొక్క రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి మైకేల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి రీజినల్ నూతన కమిటీని పరిచయం చేశారు. చీఫ్ అడ్వైజర్ గా వి.ద్వారక రీజనల్ ప్రెసిడెంట్ గా బి.సురేష్ నాయక్ రీజనల్ సెక్రటరీగా పి.శ్రీనివాసులు కోశాధికారిగా బి.వెంకటేసులు వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.రమేష్ నాయక్ తో పాటు 50 మందిని వివిధ కార్యదర్శులుగా మరియు ఆఫీస్ బ్యారర్స్ గా పరిచయం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్.ఎమ్ జగదీష్ మాట్లాడుతూ జిల్లా యొక్క ప్రాముఖ్యతను తెలియపరుస్తూ తిరుపతి తిరుమల పవిత్రతను దృష్టిలో పెట్టుకొని శ్రీవారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి మెరుగైన సేవలు అందించాలని, అందరి సమిష్టి కృషితో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ఆర్టీసీ కీర్తి ప్రతిష్టలను కాపాడాలని ప్రయాణికుల ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి.మైఖేల్, రీజనల్ ప్రెసిడెంట్ బి.సురేష్ నాయక్ రీజినల్ కార్యదర్శి పి.శ్రీనివాసులు చీఫ్ అడ్వైజర్ ద్వారక, గంగయ్య మరియు రీజనల్ లోని అన్ని డిపోల నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం చెల్లించాలి

**గూడూరు మేజర్‌న్యూస్** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబ్ పేలుళ్లలో బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడే తుపాకుల మోతలు, బాంబు బ్లాస్టింగ్స్ ఎందుకు జరుగుతున్నా యో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలి పోతుందన్నారు. సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ సమితి ఎన్‌ఆర్‌ఐ విభాగం నాయకులు షేక్ ఇలియాజ్, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా ఓడూరు దేవాలయ భూముల విక్రయాలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని ఓడూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవస్థాన భూములు ట్రస్టీ జక్కంరెడ్డి శేషారెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా విక్రయాలు చేస్తున్నట్లు గ్రామస్తులు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం ఓడూరు మాజీ ఎంపిటిసి బూతు సుబ్రహ్మణ్యం తహసిల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓడూరు ఆలయానికి కడివేడు రెవెన్యూ పరిధలో ఇవందలాది ఎకరాలు భూములు %-%16వ నంబర్ జాతీయ రహదారి వెంబడి ఉన్నట్లు తెలిపారు. ఈ ఆలయానికి జీవిత కాల ట్రస్టీలైన జక్కంరెడ్డి కుటుంబ సభ్యులు సంరక్షణ వదిలి విక్రయాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై దేవాదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులైనా దేవాలయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతేనా ఉందని తెలిపారు. దీనిపై తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## నాగరిక సమాజ నిర్మాణానికి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అత్యంత ఆవశ్యకమైనది

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యా విలువలను ప్రతిబింబించే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవము జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విజయులు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ధనంజయ రెడ్డి విద్యా సేవా దృక్పథాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లతా, సుబ్బారావు, హరిబాబు జోగి ప్రసాద్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడును కలిసిన పసుపులేటి హరి ప్రసాద్

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును పద్మావతి అతిథి గృహంలో మంగళవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలంకారి కళాకారులు తయారు చేసిన శాలువాతో మంత్రి రామానాయుడు ను సన్మానించారు. ఇటీవల తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు మంత్రి విచ్చేశారు.



# నియోజకవర్గంలో తెదేపాను బలోపేతం చేస్తూ ప్రజల్లోకి వెల్దాం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- ఘనంగా చిత్తూరు నియోజకవర్గం తెదేపా కార్యవర్గాల ప్రమాణ స్వీకారం**





**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో నూతనంగా పదవులు పొందిన వారంతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ.. ప్రజల్లోకి తీసుకెళ్లాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని చిత్తూర్ అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండల, క్లస్టర్, టౌన్, యూనిట్, అనుబంధ సంఘాల కార్యవర్గాల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియమించబడిన సభ్యుల చేత పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని, పార్టీ అభ్యున్నతి కోసం పని చేస్తామని ఎమ్మెల్యే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, బడుగు బలహీన వర్గాలు, మహిళల కోసం నాడు ఎన్టీ రామారావు పార్టీని స్థాపిస్తే.. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, యువ నేత నారా లోకేష్ గారు పార్టీని ముందుకు నడిపిస్తున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నింటిని నెరవేర్చామని, కూటమిలోని జనసేన, భాజాపా పార్టీలను కలుపుకొని ముందుకెళ్లాలన్నారు. పార్టీని బలోపేతం చేస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. పదవులు రాలేదని అపార్థం వద్దని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పరిశీలకులు సునీల్ కుమార్, మేయర్ ఎస్ అముద, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్, గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బా నాయుడు, సురేంద్ర కుమార్, చంద్ర ప్రకాష్, చిత్తూరు టౌన్ కమిటీ అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, 32 వ డివిజన్ అధ్యక్షురాలు ఎన్. హేమావతి అనుబంధం విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుల నుండి మా భూమిని కాపాడండి

**తిరుపతి మేజర్‌న్యూస్ :** తిరుపతిలో గాంధీపురం పంచాయతీలో భూకబ్జాదారుల నుంచి తమ భూమిని కాపాడాలంటూ బాధితుడు కొచ్చి శేషగిరిరావు న్యాయవాది దండుపాని, బాధితులు హర్ష యమునా కృష్ణవేణి, వేణు మురళి చంద్రకళ ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు మంగళవారం వైకుంటపురం సమీపంలోని మొత్తం 175 ఎకరాల్లో సర్వే నెంబర్ 17/3 లో కొచ్చి శేషగిరిరావుకు తాతల తండ్రుల ఆస్తి హైకోర్టులో కేసు కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నది దీనిపైన స్టే కూడా ఉన్నదన్నారు బాధితులు హర్ష, యమునా, కృష్ణవేణి, వేణు, మురళి, నడిమింటి చంద్రకళ కు చెందిన భూములలో వేసిన ప్లాట్ లను కొంతమంది భూకబ్జాదారులు ఇస్తరాకుల కరుణాకర్ రెడ్డి ఇస్రాకుల నిరంజన్ రెడ్డి నరసింహుల నాయుడు చందు. ధన . హేమలత కొంతమంది రౌడీ మూకలు తమ భూమిని ఆక్రమించారని వారు





బాధపడ్డారు అంతేకాకుండా కొంతమంది బయట వ్యక్తులకు తమ ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అక్కడ జరుగుతున్న సంఘటనపై బాధితులు మీడియా ముందు తమ బాధని వెలిబుచ్చారు. తమ ప్లాట్లల్లో రాత్రికి రాత్రే బోర్లు వేసి ఇండ్లు కట్టుతున్నారని తెలియజేశారు. వెంటనే ఎంఆర్ పల్లి పోలీసులు, తిరుపతి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వెంటనే స్పందించి తమ భూములను తమకు అప్పగించాలని, అంతేకాకుండా సర్వే చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్లకు రమ్మని, వారికున్న డాక్యుమెంట్లను ఉన్నత పోలీసులకు చూపెట్టి తమ పనులు తాము చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కుప్పంను ప్రపంచస్థాయి పటంలో నిలపాలన్నది తమ లక్ష్యం

**- ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ప్రారంభం**
**- వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ఎఫ్ ఎఫ్ సి ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను కుప్పంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా మంగళవారం ప్రారంభించారు. కుప్పం మండలం పలార్లపల్లి వద్ద ఏపీఐఐసి కేటాయించిన 5 ఎకరాల భూమిలో ఎఫ్ ఎఫ్ సి నిర్మాణాలను ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. ఇక్కడ భవన నిర్మాణాలు చేపట్టి పరిశ్రమలకు ఇతర కార్యకలాపాలకు ఏపీఐఐసీ ద్వారా ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ కుప్పం నుంచి ఒక్క యువకుడు కూడా పని కోసం ఇతర ప్రాంతాలకు పోకుండా చేయాలన్నదే తన లక్ష్యం అన్నారు. ఇప్పటికే 16 పరిశ్రమలను తీసుకొచ్చామని పదికి పైగా పరిశ్రమలో శంకుస్థాపనలు చేసుకొని 2027 మార్చి నాటికి తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయన్నారు. ప్రతి మండలానికి పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానికంగానే యువకులకు,మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. పెట్టుబడులు వస్తే అభివృద్ధి తానంతట అదే జరుగుతుందని అందుకే పరిశ్రమలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మరిన్ని పరిశ్రమలు కుప్పం వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయని వారితో కూడా రాష్ట్ర ప్రభుత్వం, కడ అధికారులు చర్చలు జరుపుతున్నారని తెలిపారు. పరిశ్రమలు తగిన విధంగా ప్రాజెక్టుతో తమ వద్దకు వస్తే భూముల్లో రాయితీ ఇతర అవసరాలను తాము సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. ఈ వనరులన్నీ వినియోగించుకొని కుప్పంను ప్రపంచస్థాయి పటంలో నిలపాలన్నది తమ జీవిత ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, రెస్కో చైర్మన్ ప్రతాప్ రాయ్,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు రాజకుమార్, ప్రభుత్వ ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, సతీష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా విద్యానగర్ రోడ్లు!

**- నిర్లక్ష్యంగా ఆర్అండ్‌బి అధికారులు**
**- ఇబ్బందుల్లో వాహనదారులు, పాదచారులు**



**కోట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఆర్ అండ్ బి రహదారులు పరిస్థితి అధ్వానంగా తయారైంది. గతంలో రోడ్డుకు ఎక్కడైనా చిన్న మరమ్మతు జరిగిన అధికారులు స్పందించి స్పెషల్ రిపైర్స్ కింద మరమ్మతులు చేపట్టేవారు. విధులు ఉన్న లేకపోయినా ప్రజల సౌక ర్యార్థం ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టేవారు. అలాంటిది రేట్ అలాంటిది నేటి పరిస్థితుల్లో కరువైంది. అసలు పర్మిషన్ లేకపోవడం విశేషం. ప్రభుత్వం నడుస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా తయారయింది. అధికారులు కూడా మనకు జీతం వస్తుంది. ఎవరు ఏమైతే మనకెందుకులే అనే నానుడి వచ్చేసింది. గూడూరు - దుగరాజపట్నం ఆర్ అండ్ బి చెందిన స్టేట్ హైవే రహదారి కి సంబంధించి కోట విద్యానగర్ మధ్యలో ఇసుక గ్రావెల్ మాఫియా కారణంగా వచ్చే వందలాది వాహనాలు వల్ల రోడ్డు అధ్వానంగా తయారైంది. సంబంధిత ఉన్నతాధికారులు సదరు రోడ్డును పర్యవేక్షించి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాల కారణంగా తమ ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6.00 నుండి 9.00 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. 10 పరదాలు అమ్మవారికి బహుకరణ: హైదరాబాద్ కు చెందిన స్వర్ణకుమార్ రెడ్డి ప్రతినిధులు అమ్మవారి ఆలయంలో మంగళవారం 7 పరదాలను, అదేవిధంగా తిరుపతికి చెందిన మణి 3 పరదాలను డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామికి దాత అందజేశారు. అమ్మవారి గర్భాలయంలో పరదాలను అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈఓ వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో ఎం. రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. వాహన సేవల వివరాలు, సమయం బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలలో విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు. బ్రహ్మోత్సవాల కారణంగా నవంబరు 17 నుంచి 25వ తేదీ వరకు అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. 17-11-2025 (సోమవారం) ధ్వజారోహణం (ధనుర్ లగ్నం) చిన్నశేషవాహనం- 18-11-2025 (మంగళవారం) పెద్ద శేషవాహనం హంసవాహనం - 19-11-2025 (బుధవారం) ముత్యపుపందిరి వాహనం సింహవాహనం 20 -11-2025 (గురువారం) కల్పవృక్ష వాహనం హనుమంత వాహనం 21 - 11-2025 (శుక్ర వారం) పల్లకీ ఉత్సవం గజవాహనం 22-11-2025 (శనివారం) సర్వభూపాలవాహనం సాస్వర్ణరథం, గరుడవాహనం 23-11-2025 (ఆదివారం) సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 24-11-2025 (సోమవారం), రథోత్సవం, అశ్వ వాహనం, 25-11-2025 (మంగళవారం) పంచమీతీర్థం, ధ్వజావరోహణం, నవంబర్ 26న పుష్పయాగం.







# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే కలికిరి

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** తవణంపలిలో తవణంపల్లి, యాదమరి, ఐరాల, బంగారుపాళ్యం మండలాల డ్వాక్రా సమైక్య మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సకాలపై అవగాహన కల్పించి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్ ఈ కార్యక్రమంలో చిత్తూర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ దగ్గుమల్ల ప్రసాద్ రావు , దోమ పిడి శ్రీదేవి , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు హార్దికంగా అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం ఏఎంసి చైర్మన్ భాస్కర్ నాయుడు, తవణంపల్లి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి గాంధీ , కాణిపాకం ఆలయం బోర్డ్ చైర్మన్ మనీ నాయుడు , తవణంపల్లి క్లస్టర్ ఇన్చార్జులు ప్రవీణ్ ,ఎం ఆర్ సి మోహన్ నాయుడు , మాజీ అధ్యక్షులుదిలీప్ ,తవణంపల్లి,అరగొండ సింగల్ విండో అధ్యక్షులు అమరేంద్ర నాయుడు ,రంజిత్ రెడ్డి, తవణంపల్లి మండల ఎంఆర్ఓ,ఎంపీడీవో, నాయకులు గోపి యాదవ్ ,మాజీ తెలుగు యువత అధ్యక్షులు కిరణ్ చౌదరి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అటవీ సంపదను కాపాడే నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**- కరుణాకర్ రెడ్డి మీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు...**
**- వైసీపీ నేతలు చేసిన పాపాలకు శిక్ష అనుభవించక తప్పదు....**
**- జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి...**




**తిరుపతి, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో అటవీ సంపదను పంది కుక్కల్లాగా తినేశారని, ఇప్పుడు మా అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అటవీ సంపదను కాపాడేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారని జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి తెలి పారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వీరాభిమాని అని, డిప్యూటీ సీఎం పర్యటనలో పవన్ కళ్యాణ్ ఏ డ్రెస్సు వేసుకున్నారు ఎలాంటి కళ్ళజోడు పెట్టుకున్నారు అనేది దగ్గరగా గమనిస్తూ కరుణాకర్ రెడ్డి నిత్యం పవన్ కళ్యాణ్ పేరును జపించడమే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు చేసిన పాపాలకు నేడు శిక్షలు అనుభవిస్తున్నారని, కల్తీ నెయ్యి వ్యవహారంలో చెట్టు అధికారుల ముందుకు టీటీడీ మాది ఈవో ధర్మారెడ్డి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిలు విచారణకు హాజరవుతున్నారని ఆరోపించారు. వైసిపి పార్టీలో ఎవరు ఎన్ని తప్పులు చేశారు ఎవరెవరికి శిక్ష పడుతుందో ముందు అది చూసుకోండని కరుణాకర్ రెడ్డికి రాజారెడ్డి సూచించారు. జనసేన పార్టీని మా నేతలను మీరు పట్టించుకోవాల్సిన అవసరం లేదని విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. తప్పు చేసిన వారెవరైనా ఆ దేవుడి ముందు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. జనసేన పార్టీలో ఏ ఒక్కరు అసంతృప్తిలో లేరని మీ నేతలు జనసేన పార్టీ నాయకులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే వాటిని నమ్మే పరిస్థితిలో జనం లేరని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న అది రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరుగుతుందని మాకు తెలుసు అన్నారు. మీ కల్లపుల్లి మాటలను తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, మేమంతా జనసేన పార్టీకి పవన్ కళ్యాణ్ కు వీరాభిమానులమని రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో బాబ్జి, సుభాషిని, మునస్వామి, రాజేష్ ఆచారి, హేమకుమార్, వెంకటేష్, శ్రావణ్,రమేష్, పవన్ పాల్గొన్నారు.

# చదువుతోనే జీవితాలలో మార్పు సాధ్యం

**- ఎంపీ దగ్గుమల్ల, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**



**పలమనేరు మేజర్‌న్యూస్:** చదువుతోనే అందరి చాలామంది జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని గిరిజన ప్రాంత ప్రజలు వారి పిల్లలను బాగా చదివించాలని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ దొడ్డిపల్లి ఎస్టీ కాలనీ నందు రోప్స్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు నిత్యావసరాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులతో పాటు గ్రామస్తులు వారికి ఘన స్వాగతం తెలియజేశారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లను వారు ప్రారంభించారు. అదేవిధంగా పలువురు విద్యార్థినీలకు సైకిల్స్ పంపిణి 50 పేద కుటుంబాలకు రేషన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు కాలనీ వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. మారుమూల అటవీ ప్రాంతంలోని కాలనిలో సిసి రోడ్లు విద్యుత్, ఇతర సౌకర్యాలు ఉండడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దొరస్వామి నాయుడు, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, పలమనేరు సింగిల్ విండో చైర్మన్లు వెంకట మునిరెడ్డి, పెద్దబ్బా పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, ధనుంజయ రెడ్డి, వెంకటరత్నం, సెల్వరాజ్, గిరిబాబు అమర్నాథ్ రెడ్డి గిరిబాబు అమర్నాథ్ రెడ్డి, మంజులమ్మ,మంజులమ్మలతో పాటు రోప్స్ నిర్వాహకులు ధన శేఖర్, సిబ్బంది పౌల్ రాజ్, రమణమ్మ, సుభాషిని, అరవింద్ నిరంజన్,అరవింద్,నిరంజన్,గీత దీప, తదితరులు పాల్గొన్నారు

# దేశ విద్యావ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్

**- డి ఆర్ఓ మోహన్ కుమార్**




**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశ విద్యావ్యవస్థకు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని డి ఆర్ ఒ కె.మోహన్ కుమార్ తెలిపారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనారిటీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని, ఆయన చిన్నప్పుడే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారు. అనంతరం పదవీ విరమణ పొందిన విద్యాశాఖ అధికారి చిట్టి బాబు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, స్వతంత్ర భారతదేశంలో మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, భారత దేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేశారన్నారు రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి రచనా పోటీ - కథ, అఫ్సానాలో సృజనాత్మక ప్రతిభ, సాహిత్య నైపుణ్యం, మెరుగైన రచనా కౌశల్యాన్ని ప్రదర్శించి నందుకు ప్రశంసనీయమైన ప్రతిభ కనబరచినందుకు ఎంపిక చేయబడి, 2025 నవంబర్ 11న జరిగిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రతిభా పత్రము అందించబడుచున్నదని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ ఎస్.రహిమాన్ బాయ్, బిసి కమిటీ మెంబర్ జాకీర్, మయాన్ అర్షద్ అయూబ్ ఖాన్ అడ్వకేట్, టిడిపి మైనారిటీ ప్రెసిడెంట్ కాలేషా, టిడిపి జనరల్ సెక్రెటరీ ఎం.డి అన్సార్ బాషా, బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్.షంషీర్, బిజెపి జనరల్ సెక్రెటరీ అట్లూరి శ్రీనివాసులు, ఎస్ సి, ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ వి. రాజ్ కుమార్, డివిఎంసి మెంబర్ ఎస్.మునిస్వామి, జిల్లాలోని మైనారిటీల నాయకులు టిడిపి నాయకులు, మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, మైనారిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ దృష్టికి చంద్రగిరి సమస్యలను తీసుకెళ్లిన ఎమ్మెల్యే



**చంద్రగిరి మేజర్‌న్యూస్ :** చంద్రగిరిలోని సమస్యలు పరిష్కరించి చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే నాని , చంద్రగిరి సమస్యలను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలిశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది. కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు సమాచారం. ఎమ్మెల్యే తో పాటు ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినీల్ కూడా నారా లోకేష్ బాబును కలిశారు.

# రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ సంజీవ కుమార్, ఎస్ఐ విజయమ్మ విచ్చేసి ట్రాఫిక్ నిబంధనలపై వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచాలన్నారు. చైతన్యంతోనే భద్రతని చేకూర్చుకోవాలని, వేగపరిమితి, లైన్ క్రమశిక్షణ ట్రాఫిక్ సిగ్నల్స్ , లైసెన్స్, ఇతర పత్రాలు, హెల్మెట్ వంటి ఇతర వాటిపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి మాట్లా డుతూ పోలీస్ శాఖ వారు తెలియజేసిన సూచనలను తూచా తప్పకుండా పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తెరిగి మనతోపాటు పక్క వారికి ఆటంకం లేకోకుండా డ్రైవింగ్ చేయడం అలవర్చుకొనేలన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ప్రస్తుతం మీ సహచరులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య సభ్యులు డా.జయమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పి.హరితకు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని పి.హరితకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ కె.వి.ఎస్.ఆర్.జి ప్రసాద్ మార్గదర్శకత్వంలో "న్యూరోఫార్మకోలాజికల్ స్టడీస్ ఆన్ మోడ్యులేషన్ ఆఫ్ ఎక్స్ పెరిమెంటల్ న్యూరోపథిక్ పెయిన్" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని పి.హరితకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



**యు.ఉషారాణికి డాక్టరేట్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని యు.ఉషారాణికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్ ఏ.శ్రీదేవి మార్గదర్శకత్వంలో"డిజైన్, సింథసిస్ అండ్ ఇవాల్యుయేషన్ ఆఫ్ నవెల్ హెటెరో సైక్లిక్ డెరివేటివ్స్ ఫర్ దేర్ యాంటీ ట్యూబర్క్యులర్ అండ్ యాంటీమైక్రోబయల్ యాక్టివిటీస్"అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని యు.ఉషారాణికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ప్రతిభతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 8 నుండి 10 వరకు అనంతపురం జిల్లా కందుకూరులో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీల్లో విశేష ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 19 ఏళ్ల లోపు జూడో కురాష్ విభాగంలో సీనియర్ సీఈసీకి చెందిన పి.నవీన్, ఎస్.మౌలాలి, బి. ఫయాజ్, ఎమ్.వివేకానంద మొదటి స్థానాలల్లో నిలిచి బంగారు పథకాలు సాధించి ఉత్తర ప్రదేశ్ లో జరుగు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు, ఎన్.సోహెల్ భాష ఆరు కిలో మీటర్ల మారథాన్ పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం సాధించి ఒడిశాలో జరుగు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సి.వసంత్ కుమార్ రాష్ట్ర స్థాయి జూడోలో కాంస్య పతకాన్ని, ఎం.సుబ్రమణ్యం కాంస్య పతకాన్ని సాధించగా 15 ఏళ్ల లోపు హాండ్ బాల్ పోటీలో కె.సుబ్రమణ్యం రజత పతకాన్ని సాధించాడు.మరి కొంత మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి రాయించాలని ఆకాంక్షించారు.

# చినబాబుకు అభినందనలు వెల్లువ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్గా (మురళీమోహన్) చినబాబు నియమతులైన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన స్వగృహంలో డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డితో పాటు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, అభిమానులు చినబాబును కలిసి పుష్పగుచ్ఛాలను అందించి దుస్సాలవలతో సన్మానించి ఆభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు జీవనోపాధి మార్గాలను కల్పించడానికి కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీ అధికారంలోకి వచ్చిన కొంత కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీనాథరెడ్డి, మధు, సురేష్, కోటపాటి హరినాయుడు, జిత్తు, ప్రకాష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న సైన్స్ సెంటర్లో బాలోత్సవం

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్:** స్థానిక రీజనల్ సైన్స్ సెంటర్లో డిసెంబర్ 6,7 తేదీలలో నాలుగవ ఎడిషన్ బాలల విజ్ఞాన ఉత్సవం నిర్వహించనున్నట్లు రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా,ఐడియా థాన్ పోటీలను నిర్వహించనున్నామన్నారు.ఐదవ తరగతి నుంచి పదవ తరగతి తరగతి వరకు జూనియర్,సీనియర్ గ్రూపులుగా విభజించి పోటీలు పెడతామన్నారు.ఆసక్తి కల విద్యార్థులు 0877-2286202,7989694681 నంబర్లను సంప్రదించాలని కోరారు.



# గ్రామస్తుల ఏకాభిప్రాయంతోనే రాయలపేట రోడ్డు విస్తరణ

**– ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని రాయలపేట గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు అందరి ఆమోదంతోనే జరుగుతుందని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని పార్టీ కార్యాలయంలో రాయలపేట గ్రామస్థులతో మంగళవారం సమావేశం అయ్యారు. రాయలపేట గ్రామంలో ఇరుకైన రోడ్డు కారణంగా నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రోడ్డు విస్తరణ చేయాలని ఆ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల ప్రజల డిమాండ్ చేస్తున్నారు. దీంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో రోడ్డు మంజూరైనప్పటికీ పలువురు విభేదించడంతో పనులు ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుతం పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రాయలపేట రోడ్డును విస్తరణ చేయాలనే డిమాండు గట్టిగా వినబడుతోంది. దీంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో 4.4 కోట్ల రూపాయలు రోడ్డు కొరకు మంజూరు చేయించారు. గత కొద్ది రోజులుగా రోడ్డు ఏర్పాటు చేసేందుకు పూనుకున్నప్పటికీ కొద్దిమంది భిన్న అభిప్రాయాలు తెలపడంతో పనులు చేపట్టలేదు. అయితే ఈ విషయమై మంగళవారం రాయలపేట గ్రామ మధ్యలో ఏర్పాటు చేసుకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీంతో అందరి ఆమోదయోగ్యంతోనే పనులు చేపట్టడం జరుగుతుందని అందరికీ సమ్మతమైతే త్వరలో పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో రాయలపేట గ్రామస్తులు ఏకీభవించడంతో ఎమ్మెల్యే ఆర్డిఓతో పాటు ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

# గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోండి



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** ప్రభుత్వం అందజేసే గృహ నిర్మాణాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ డీఈ ఓ.యోగ మూర్తి నాయుడు తెలిపారు. 2025-26 సంవత్సరాలకు గాను గ్రామీణ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ దగ్గర సంబంధిత ధ్రువ పత్రాలు ఇవ్వాలని అన్నారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనే లబ్ధిదారులు అర్హులని అన్నారు. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు భార్యా భర్త ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం జిరాక్సులను సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు అందజేయాలని సూచించారు.

# రైల్వే నిర్వాసితులకు ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి పట్టాలు పంపిణీ

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట సంతగేటు సమీపంలో చెన్నై తిరుపతి నూతన రైలు మార్గానికి స్థలం కోల్పోయినా 51 కుటుంబాలకు శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. తిరుపతి పుత్తూరు పూర్వ జాతీయ రహదారి సి.బి.ఐ.డి కాలనీ సమీపంలో 2.5 ఎకరాల స్థలం కేటాయించగా, ఒక ఎకరాకు సుమారు 2.5 కోట్లు విలువ ఉన్న భూమిని ప్రభుత్వం కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని ఈ స్థలంలో రోడ్లు, డ్రైనేజ్, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ ప్రక్రియను ఇంత త్వరితగతిన పూర్తి చేసిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, రేణిగుంట మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రదాడి పిరికి పందల చర్య ...ప్రతాప్ స్వామీజీ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఢిల్లీలో జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్యని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ అన్నారు మంగళవారం రామచంద్రాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు ఉగ్రవాదం మానవతావాది వాదానికి బద్ధ శత్రువు అన్నారు ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవదేవుని కోరుకుంటున్నాను అన్నారు.

# ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్ ఎస్ ఎస్ విభాగం అద్వర్యంలో నవంబరు 11 న భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును (జాతీయ విద్యా దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిసిఎన్ విద్యాసంస్థల అధినేత డా.బి.సి. నాగరాజ్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం సమరయోధులలో మౌలానా అబుల్ కలాం అజాద్ కూడా ఒకరని, ఆయన దేశం కొరకు కేవలం పోరాటమే కాక, స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా దేశానికి సేవలందించారని ఆయన ఆ పదవిలో చనిపోయేవరకూ.. దాదాపు 11 సంవత్సరాలు ఉన్నారని తెలిపారు. ఆయన జయంతినే మనందరం నేడు జాతీయ విద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలిపారు.ఆజాద్ తన పదవి కాలంలో బాలిక, గ్రామీణ విద్య కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డా ఎన్. సునీల్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు, వైస్ -ప్రిన్సిపాల్ డా.ఎస్.భాస్కరన్, ఆర్, డి డైరెక్టర్ డా.జి.ఎన్ కోదండరామయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జే. మాధవన్, కోఆర్డినేటర్ గంగాధరన్ , పిఆర్ ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, NSS వాలింటర్స్ పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జర్మనీ వాణిజ్య ప్రతినిధుల బృందం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** జర్మనీలోని సాక్సోనీ రాష్ట్రానికి చెందిన 18 మంది వాణిజ్య ప్రతినిధుల బృందం శ్రీసిటీని సందర్శించింది. ఆ రాష్ట్ర వాణిజ్య, కార్మిక, ఇంధన, వాతావరణ శాఖ మంత్రి డిర్క్ పాంటర్ నేతృత్వంలో పర్యటనకు విచ్చేసిన ప్రతినిధులకు శ్రీసిటీ చైర్మన్ శ్రీని రాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రపంచస్థాయి పారిశ్రామిక మౌళిక సదుపాయాలు విభిన్న రంగాల పరిశ్రమల ఎకోసిస్టం, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఒనగూరే వ్యూహాత్మక వ్యాపార ప్రయోజనాలను డాక్టర్ సన్నారెడ్డి వివరించారు. 31 దేశాలకు చెందిన 240కి పైగా ప్రముఖ కంపెనీలకు నిలయమైన శ్రీసిటీలో జర్మనీకి చెందిన బెల్ ఫ్లేవర్స్ , ఫ్రాగ్రెన్సెస్, క్నాఫ్, కాంక్యోబర్ట్ పరిశ్రమలు సైతం ఉన్నాయని వారి దృష్టికి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారుల అనుకూల విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్శన ప్రపంచ పెట్టుబడులకు ప్రముఖ గమ్యస్థానంగా శ్రీసిటీ స్థానాన్ని బలపరచడంతో పాటు భారత్, జర్మనీ దేశాల మధ్య వ్యాపార సంబంధాలకు పెంపొందిస్తాయని తెలిపారు.

# ముత్తారెడ్డికి ఎమ్మెల్యే బొజ్జల శ్రద్ధాంజలి



తొట్టంబేడు, మేజర్‌న్యూస్: మండలంలోని జ్ఞానమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరుమాన్యం ముత్తా రెడ్డి స్వర్గస్తులయ్యారు వారి భౌతిక కాయానికి నివాళులార్పించి వారి కుటుంబ సభ్యులను శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను కలిసిన కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్...

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తోట వాసు రాయల్ మంగళవారం చిత్తూరులో ఎమ్మెల్యే జగన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం చిత్తూరు టిడిపి పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్ ను కూడా కలిశారు. అనంతరం తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మను కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు రాయల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో తోటవాసు రాయల్ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. శాప్ చైర్మన్ అనిమినీ రవి నాయుడు తో పాటు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు రంజిత్ నాయుడు, మధు, భరత్, తోట హర్ష, నాగార్జున లు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకసాగర్ వాకర్స్ కార్తీక వనభోజనం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** మంగళవారం స్థానిక కరకంబాడి రోడ్డులోని వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో తిరుపతి రూరల్ అడపారెడ్డి పల్లె నందు గల స్వయంభు నాగలింగేశ్వరస్వామి వారి ఆలయం నందు సుమారు 200 మంది వాకర్స్ సభ్యులచే కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆలయం లోని నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కార్తీకమాసం నందు వాకర్స్ సభ్యులచే వనభోజనాన్ని ఆధ్యాత్మికంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయానికి ఉచితంగా ఫ్యాన్స్, లైట్స్‌ను వాకర్స్ అసోసియేషన్ నాయకులు సుబ్బారావు ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివా రెడ్డి, కార్యదర్శి బాలాజీ నాయుడు, కోశాధికారి కృష్ణమూర్తి,రామస్వామి, సుబ్బారావు,సాయికృష్ణంరాజు, శ్రీనాథరెడ్డి,సాయిబాబా రెడ్డి,శంకర్ రాజు,శాంతి,తనూజ తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సహాయంగా నిలిచిన శ్రీ సత్యసాయి సేవ సమితి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మొంథా తుపానుతో రాష్ట్రంలో అనేక మంది నిరాశలయ్యారు తిరుపతి జిల్లా కె.వి.బి.పురం మండలంలో కళతూరు, పాత పాలెం గ్రామంలో తుఫాన్ బాధితులు శ్రీకాళహస్తి పట్టణం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 700 దుప్పట్లు, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ పాండురంగయ్య మరియు సభ్యులు చెంగయ్య , రవిబాబు , దామోదరం, సునీల్ ,యశ్వంత్ , మునిరెడ్డి, లలితమ్మ ,ఉషాదేవి, సుబ్బమ్మ, చెంచులక్ష్మి మొదలైన వాళ్ళు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మన చుట్టు పక్కల తుఫాన్ బాధితులు అధికంగా ఉండడం చాలా బాధాకరం, దానికి స్పందించి మా సేవా సమితి తరపున సుమారు లక్ష రూపాయలు విలువ కలిగిన దుప్పట్లు ,పండ్లు, బిస్కెట్లు వాళ్ళకి అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## గిరిజనులకు ఆధార్ కార్డు సెంటర్ ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత దేశ స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ముద్దుబిడ్డ భీర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా పుత్తూరు నియోజకవర్గం గోపాల కృష్ణాపురం ఎస్టి కాలనీలో సీఎం చంద్రబాబునాయుడు దిశ నిర్దేశంతో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నాయుడు ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య, తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము ఆధ్వర్యంలో ఆధార్ కార్డ్ క్యాంప్ సెంటర్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక గిరిజనులు అధికారులు పాల్గొనడం జరిగింది.



## కల్తీ నెయ్యి వ్యవహారంలో సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి స్పందించాలి

**– జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసాదంలో వినియోగించిన కల్తీ నెయ్యి అంశంపై నిజాలు వెలికితీసేలా జాతీయ స్థాయిలో చర్చ జరిగేలా ఉద్యమాన్ని నడిపించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనుమానాలు నిజం చేస్తూ, తిరుమల ప్రసాద కల్తీ నిజమే అంటూ సిబిఐ ఆధ్వర్యంలో సిట్ రిపోర్ట్ వెల్లడించిందని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, పవిత్ర తిరుమల పుణ్యక్షేత్రంలో పరమ పవిత్రమైన ప్రసాదాన్ని వైయస్సార్ పార్టీ నాయకులు అప్రతిష్ట పాలు చేశారు. కల్తీ నెయ్యితో శ్రీ వారి ప్రసాదాన్ని తయారు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీసారు. నాణ్యత పరీక్షల్లో బయట పడకుండా ప్రత్యేక రసాయనాలు వినియోగం చేసి,ఒక్క చుక్క పాలు సేకరించకుండా 2019 నుండి 2024 వరకు దాదాపు 68 లక్షలు కేజీల నెయ్యి సరఫరా చేసారు. దాదాపు 250 కోట్లు విలువైన కల్తీ నెయ్యి సరఫరా చేసిన బోలే బాబా డెయిరి బ్లాక్ లిస్టింగ్ అయిన కంపెనీకి ఎందుకు కాంట్రాక్ట్ ఇచ్చారు. దీనిపై సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి స్పందించాలని అంజూరు చక్రధర్ డిమాండ్ చేశారు.

## తిరుమలలో దళారి వ్యవస్థపై జిల్లా ఎస్పీ ఉక్కుపాదం

**– భక్తులను మోసం చేసిన టీటీడీ ఉద్యోగి అరెస్టు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే దళారి వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలన్న సంకల్పంతో, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపీఎస్., ఇదివరకే తిరుమల పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. భక్తులు ఎవరి ప్రలోభాలకు గురై మోసపోకుండా చూడడం పోలీస్ శాఖ యొక్క బాధ్యత ఉందని కూడా పేర్కొని ఉన్నారు. ఈ దళారి వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక యాంటీ–దళారీ టాస్క్ టీమ్ ను తిరుమలలో ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొనసాగు తుంది. ఈ క్రమంలో, తిరుమల 2 టౌన్ పోలీసులు దీర్ఘకాలంగా పరారీలో ఉన్న మోసగాడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీవారి దర్శనాలు, సేవా టిక్కెట్లు, వసతి గదులు ఏర్పాటు చేస్తానని చెప్పి యాత్రికుల వద్ద నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేసిన టీటీడీ ఉద్యోగి మాలే శంకరయ్య (GIS No.15133) ను మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తిరుమల జెఇఓ కార్యాలయం సమీపంలో పోలీసులు అరెస్టు చేశారు. శంకరయ్య, టీటీడీ ఇంజనీరింగ్ విభాగంలో మజ్దూర్‌గా పనిచేస్తూ, కొంతమంది దళారీలతో కలిసి భక్తులను మోసం చేస్తున్నాడు. తాను టీటీడీ ఉద్యోగి అని చెప్పి భక్తులను నమ్మబలికి, శ్రీవారి బ్రేక్ దర్శనం, ఆర్చన సేవ, తోమాల సేవ, వసతి గదులు కల్పిస్తానని చెప్పి, యాత్రికుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలింది. అలాగే కొంతమంది ప్రజా ప్రతినిధుల పిఆర్వో, పిఏ లతో సన్నిహిత సంబంధాలు కలిగి, తప్పుడు సిఫార్సు లేఖలు తయారు చేసి దర్శనాలు కల్పిస్తామని చెబుతూ డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తులో నిర్ధారించడం జరిగింది. ఇతడు రెండేళ్లుగా ఉద్యోగానికి హాజరు కాకుండా పరారీలో ఉండి, భక్తులను మోసం చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు, బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించినట్లు విచారణలో తేలింది.



**ప్రజలకు విజ్ఞప్తి :** శ్రీవారి దర్శనాలు, సేవా టిక్కెట్లు, వసతి గదులు కేవలం టిటిడి అధికారిక వెబ్‌సైట్ లేదా కౌంటర్ల ద్వారానే లభ్యమవుతాయి. ఎవరు వ్యక్తిగతంగా దర్శనం లేదా టిక్కెట్లు కల్పిస్తానని చెబితే నమ్మవద్దు. ఇలాంటి మోసపూరిత చర్యలు గమనించిన వెంటనే, తిరుమల 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ (9440796769), 2టౌన్ ఇన్‌స్పెక్టర్ (9440796772 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వగలరు. ఈ అరెస్టు చర్యలో టిటిడి విజిలెన్స్ విభాగం తిరుమల పోలీసులకు సహకారం అందించింది. తదుపరి విచారణ కొనసాగుతోంది.

## సీఎం చంద్రబాబు వర్చువల్ భూమిపూజలో ఎమ్మెల్యే ఆదిమూలం

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మన చంద్రన్న ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. మంగళవారం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరదయ్యపాలెం మండలంలోని చిన్న పాండూరులో వర్చువల్‌గా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మండల తాహసిల్దార్ ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి రాష్ట్రంలో పెట్టుబడులు, భారీ పరిశ్రమలు తెప్పించడంలో ఘన విజయం సాధించిందన్నారు. తద్వార యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధిని సాధించాలని సీఎం పరితపిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు కూడా ముఖ్యమంత్రి కి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. అనంతరం చిన్న పాండూరు లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల జడ్ యం చంద్రశేఖర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎంఈ పార్క్ పునాదిరాయి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భాను ప్రకాష్

**నగరి, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంగాడు 30 వ పార్టనర్‌షిప్ సమ్మిట్ -2025 సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా నుంచి ఎం ఎస్ ఎం ఈ పార్కులను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభింస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్కులను ఆన్‌లైన్ ద్వారా ఆవిష్కరించి, పునాదిరాళ్లు వేయనున్నారు. అందులో భాగంగా నగరి మండలం మాంగాడు ఎంఎస్ఎంఈ పార్క్ పునాదిరాయి వేడుక, నందు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు.



## భారతరత్న అబుల్ కలాం ఆజాద్ కు నివాళి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో మంగళ వారం భారతరత్న దేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నూట ముప్పై ఎనిమిదవ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మైనార్టీ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్రం కోసం చేసిన ఆయన త్యాగాలు, సేవలను కొనియాడారు. దేశ విద్యా శాఖ మంత్రిగా 11 సంవత్సరాలు పాటు అబ్దుల్ కలాం మజాద్ పనిచేసి ఎన్నో నూతన సంస్కరణలు విద్యాశాఖలో తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి అబూబకర్ షాది మహల్ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ మజాద్ విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేశంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలు ఆయన ఆలోచన విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షాకీర్ అలీ, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు జలీల మెయింటెనెన్స్ కమిటీ డైరెక్టర్ కాజా సయ్యద్ నసరుద్దీన్ షబ్బీర్ జాకీర్ ముబారక్ భాషా పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళ వారం జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి కళ్యాణం వైభవం నిర్వహించారు. భీమవరానికి చెందిన ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవంలో వేద పండితులు, పురోహితుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం కార్తిక దీపోత్సవం కన్నుల పండువగా సాగింది. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్, పురోహితులు అర్ధగిరి ప్రసాద్, పర్యవేక్షకులు నాగభూషణం, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.



## రూ.275 కోట్ల నిధులు విడుదలకు మంత్రికి ప్రతిపాదనలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 275 కోట్ల నిధులు గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి నిధులు విడుదలకు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ప్రతిపాదనలు అందజేసినట్లు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ప్రభుత్వ కార్యదర్శులు చంద్ర, రామచంద్ర రాజులు తెలిపారు. ప్రభుత్వ విప్, వి ఎం థామస్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ప్రభుత్వ కార్యదర్శులు చంద్ర, రామచంద్ర రాజులు చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి, రవాణా క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డిని కలిసి వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను అందజేశారు. ప్రధాన చెరువుల పునరుద్ధరణకు పిఆర్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలలో పనుల కోసం రూ 275కోట్లు నిధులు విడుదలకు సిఫార్సు చేయడం జరిగిందని వారు తెలిపారు.

# నో కరప్షన్.. ఓన్లీ డెవలప్మెంట్..

**ద్వంద వైఖరి వల్లనే పార్టీ క్యాడర్లో అయోమయం..?**

కూరపాటి శంకర్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రావెల్ క్వారీలను పూర్తిస్థాయిలో ఆపివేయడం మరియు నామినేటెడ్ పోస్టల్ విషయంలో అసంతృప్తితో ఉన్న కొంత మంది సీనియర్ నాయకుల ద్వంద వైఖరితో ఇక్క డ కాకపోతే అక్కడ... అక్కడ కాకపోతే ఇంకో దగ్గర లాబీయింగ్ చేస్తూ ఉండటంతో పార్టీలో గం దరగోళ పరిస్థితులు ఏర్పరుస్తుండడంతో అర్థం కాని అయోమయ స్థితిలో పార్టీ క్యాడర్ ఉన్నారు...

**అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం... కూరపాటి శంకర్ రెడ్డి...**







నియోజకవర్గంకి సంబంధించి ఏవిషయం అయినా సరే అధిష్టానంతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటున్నానని... రాజకీయాలు చేయడానికి స్వంత అజెండాతో ఇక్కడికి రాలేదని, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించేందుకే ఇక్కడికి వచ్చానని ఆయన తెలిపారు.

**ఏది ఏమైనా...** టిడిపికి కంచుకోట అయినా సత్యవేడు నియోజకవర్గంలో ఈసారి ఏర్పడిన కొన్ని ప్రత్యేక పరిస్థితులు వలన ఎమ్మెల్యే సస్పెండ్ కావడంతో అధిష్టానం నియమించిన ఇంచార్జ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో పదవుల విషయంలో తమకు అనుకూలంగా లేదనే అసంతృప్త లేక తమకు వస్తున్న ఆదాయ వనరులకు చెక్ పడిందని అసహనమో కానీ అధిష్టానం పంపిన వ్యక్తితో సైతం విభేదించిన ఇద్దరు, ముగ్గురు సీనియర్ నాయకులు చేస్తున్న గందరగోళ రాజకీయాలకు చెక్ పెడుతు కూరపాటి శంకర్ రెడ్డి అధిష్టానం సహకారంతో నియోజకవర్గాన్ని చక్కబెడుతున్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి పుష్కర కుంభాబిషేకంలో పాల్గొన్న తుడా చైర్మన్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట, నలందా నగర్లో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి పుష్కర కుంభాభిషేక కార్యక్రమంలో మంగళవారం తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అక్కడికి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, పూజలు నిర్వహించి, దుశ్శాలావతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల గుంట తెదేపా రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి, ఎస్.వెంకటేష్ నాయుడు, సుబ్రమణ్యం,చంద్రారెడ్డి, కార్యకర్తలు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## విద్యానగర్ రోడ్లు సొగసు చూడతరమా

**కోట, మేజర్ న్యూస్** కోట మండల పరిధిలో ఆర్ అండ్ బి రహదారులు పరిస్థితి అధ్వానంగా తయారైంది. గతంలో రోడ్డుకు ఎక్కడైనా చిన్న మరమత్తు జరిగిన అధికారులు స్పందించి స్పెషల్ రిపైర్స్ కింద మరమ్మత్తులు చేపట్టేవారు. విధులు ఉన్న లేకపోయినా ప్రజల సౌకర్యార్థం ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టేవారు. అలాంటిది రేట్ అలాంటిది నేటి పరిస్థితుల్లో కరువైంది. అసలు పర్మిషన్ లేకపోవడం విశేషం. ప్రభుత్వం నడుస్తుందా లేదా అనేది ప్రశ్నార్ధకంగా తయారయింది. అధికారులు కూడా మనకు జీతం వస్తుంది. ఎవరు ఏమైతే మనకెందుకులే అనే నానుడి వచ్చేసింది. గూడూరు – దుగరాజపట్నం ఆర్ అండ్ బి చెందిన స్టేట్ హైవే రహదారి కి సంబంధించి కోట విద్యానగర్ మధ్యలో ఇసుక గ్రావెల్ మాఫియా కారణంగా వచ్చే వందలాది వాహనాలు వల్ల రోడ్డు అధ్వానంగా తయారైంది. సంబంధిత ఉన్నతాధికారులు సదరు రోడ్డును పర్యవేక్షించి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాల కారణంగా తమ ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



## సంజీవని ప్రాజెక్టతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** సంజీవని ప్రాజెక్ట్ ద్వారా ప్రతి పౌరునికి ఆరోగ్యాన్ని సులభంగా క్వాలిటీగా ఇవ్వాలన్నది ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో 28 మండలాల సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో ఒక రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని త్వరలో లాంచ్ చేసే సంజీవనీ డిజిటల్ నర్స్ సిస్టం పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టాటా కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవి, డాక్టర్ సరస్వతి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి , డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మాంజలి , తిరుపతి డిఎంహెచ్వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తుల ఆరోగ్యాన్ని డిజిటల్ రికార్డులు గా మార్చటంతో పాటు వైద్య సేవలు అందించేలా త్వరలో జిల్లా అంతట సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ వైద్య రంగంలో ఓ గేమ్ ఛేంజర్ అని అయన తెలిపారు. కుప్పం డిజిటల్ నెర్వ్ సెంటర్ మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ప్రతి పీహెచ్ సి లో పేషెంట్ కేర్ కోఆర్డినేటర్ అనేవారు ఎంఎల్ హెచ్పి గా పని చేస్తున్న వారిని శిక్షణ ఇచ్చి నియమిస్తారు. ప్రతి పేషెంట్ కు రిజిస్ట్రేషన్ మొబైల్ నెంబర్ ద్వారా అబా ఐడి క్రియేట్ చేయడం జరుగుతుంది. ఈ అబ ఐడి తో ఓపెన్ స్లిప్ తీసుకుని స్టాఫ్ నర్స్ దగ్గరకు వెళ్లి ఇలాంటి ప్రాబ్లం అనేది పూర్తిగా చెక్ చేసి డాక్టర్ దగ్గరకు పంపుతారు డాక్టర్ ల్యాబ్ టెక్నీషియన్ వద్దకి రక్త పరీక్షల నిమిత్తమై పంపి తిరిగి డాక్టర్ చెక్ చేసి మందులు రాసి ఫార్మసీ దగ్గరకు పంపుతారు. వీరి ఆరోగ్యాన్ని ఎల్లవేళలా ఫాలోఅప్ చేస్తూ ఉంటారు. వీరి యొక్క రికార్డు అబ ఐడి తో ఎప్పటికీ అలాగే ఉంటది. వెనకటికి ఏదైనా అనారోగ్యము వచ్చినప్పుడు ఈ ఐడి తో ముందు తీసుకున్న అన్ని రకాల పరీక్షలు కనిపిస్తాయి. తద్వారా సులభంగా త్వరగా ట్రీట్మెంట్ చేయడం జరుగుతుంది. ఈ డిజిటల్ నర్స్ సిస్టం లోని కాల్ సెంటర్ ద్వారా ప్రతి బెనిఫిషియర్ కు ఫోన్ చేసి గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడే వారికి వయస్సు పైబడిన వారికి అన్ని చికిత్సలు వారి ఇంటి వద్దనే చేసి ఉచితంగా క్వాలిటీగా చికిత్స ఇవ్వడం జరుగుతుంది. కావున ఈ ప్రాజెక్ట్ ను ప్రతి డాక్టరు ఛాలెంజ్గా తీసుకొని జిల్లాలోని ప్రజలందరికీ సేవలు జరిగేలా చూడాలని తెలిపారు.డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేయడం జరుగుతుందని తెలిపారు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తామని ఆయన తెలిపారు. పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ సరదా కాదు అమానుషం : జిల్లా ఎస్పీ

**ర్యాగింగ్ అనేది దుర్మార్గమైన అలవాటు : విసి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ర్యాగింగ్ సరదా కదాని అదో అమానుష ప్రక్రియ అని అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు హెచ్చరించారు. ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియం వేదికగా స్టూడెంట్స్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల్లో మానవతా విలువలను పెంపొందించడమే విద్య ప్రధాన లక్ష్యమన్నారు. ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థి మనోభావాలను దెబ్బతీయడం, మానవత్వం కాదన్నారు. కొత్తగా యూనివర్సిటీలో అడుగు పెట్టిన విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేయడం నేరమన్నారు. జూనియర్లను స్నేహపూర్వకంగా ప్రోత్సహించడం ప్రతి సీనియర్ బాధ్యతని, ర్యాగింగ్ ద్వారా ఎవరికీ ఆనందం రాదని, అది ఎదుటివారికి మానసిక క్షోభను కలిగిస్తుందన్నారు. అలాంటి ఘటనలు జరిగితే





చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన ఆయన హెచ్చరించారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ నర్సింగరావు మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యార్థి జీవితాన్ని దెబ్బతీసే దుర్మార్గమైన అలవాటని, ఎస్వీయూలో ప్రతీ విద్యార్థి సురక్షిత వాతావరణంలో చదువుకునే హక్కు వుందన్నారు. ఆ హక్కుకు ఎవరైనా ఎవరైనా భంగం కలిగిస్తే చర్యలు కఠిన తప్పవన్నారు. అనంతరం అతిధులు, అధికారులు విద్యార్థులచే యాంటీ ర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు, రెక్టార్ అప్పారావు, డీఎస్పీ భక్త వత్సలం, పోలీసు అధికారులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి దోషులను వదిలే ప్రసక్తే లేదు

**– శ్యాప్ చైర్మన్ రవినాయుడు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో కల్తీ చేసిన దోషులను వదిలే ప్రసక్తే లేదని క్రీడా సాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు నాణ్యత తగ్గుతోందని తెలియజేయడం జరిగిందన్నా రు. నాడు టీటీడీ చైర్మన్ గా ఉన్న వైవి సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశంపై విమర్శలు గుప్పిస్తూ ఎలాంటి కల్తీ జరగలేదని బుకాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, సుడా చైర్మన్ కటారి హేమలత, తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్, మోహన్ రాజ్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116